సంగారెడ్డి

నమస్తే తెలంగాణ | శుక్రవారం 23 మే 2025
FRIDAY, MAY 23, 2025

# మాజీ మంత్రిని కలిసిన సంఘం సభ్యులు



మాజీ మంత్రి హరీశ్‌రావుకి జ్ఞాపికను అందజేస్తున్న వీరభద్రీయ సంఘం సభ్యులు, పక్కన బీఆర్ఎస్ నేతలు ఆదర్శ్‌రెడ్డి, మెట్టు కుమార్

రామచంద్రాపురం, మే22 : మాజీ మంత్రి హరీశ్‌రావుని జిల్లా వీరభద్రీయ (వీరముష్టి) సంఘం సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల వీరభద్రీయ (వీరముష్టి) సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఏర్పడిన సందర్భంగా బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం సభ్యులందరూ మాజీ మంత్రి హరీశ్‌రావుని ఆయన నివాసంలో కలిసి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అగుళ్ల మల్లేశ్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు శాలువా కప్పి ఆయనతో పాటు సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో సంఘం తరపున చేస్తున్న కార్యక్రమాలను హరీశ్‌రావుకు వివరించారు. కార్పొరేటర్ మెట్టుకుమార్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు అంతయ్య, ప్రధానకార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి సాయిలు, ఆర్సీపురం, సదాశివపేట, అమీన్‌పూర్, చిట్కుల్, ఇస్నాపూర్, తెల్లాపూర్ అధ్యక్షుడు రవి, యాదగిరి, సంజీవ్, నరసింహ, శ్రీనివాస్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# పగిలిన మిషన్ భగీరథ పైప్‌లైన్.. తాగు నీరు వృథా

జిన్నారం, మే 22 : బొల్లారం మున్సిపల్ పరిధిలోని శక్తి లేఔవుట్ వెంచర్‌లో గురువారం మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి లీకేజీ చోటు చేసుకుంది. కాలనీలో చేపడుతున్న నిర్మాణాలకు జేసీబీతో తవ్వకాలు జరుపుతున్న సమయంలో పైప్‌లైన్ పగిలిపోయింది. దీంతో కాలనీలో పెద్ద ఎత్తున తాగునీరు వృథాగా పారింది. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీతో పారుతున్న తాగునీరు


కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) | HO: బెంగళూర్, శాఖ కార్యాలయం: రామచంద్రాపురం (6658) శాఖ

Ref: 2/NPA/2025-26/170012376196 తేది: 19.05.2025

**డిమాండ్ నోటీసు [సెక్షన్ 13(2)]**

రుణగ్రహీత/ గ్యారంటార్/ తనఖాదారుకు

**దిగువ తెలిపిన వారికి:** 1) **మెసర్స్ గురుదత్త బ్యాగ్స్ (రుణగ్రహీత)**, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని యజమాని: నల్లగండ్ల రిషిత తండ్రి ఎన్.జగన్ రెడ్డి, 2-14, దత్తాత్రేయ గుడి, పార్థసారథి నగర్, పటాన్‌చెరు మండలం, ముత్తంగి, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ-502300, మొబైల్ 7095999717. 2) కుమారి నల్లగండ్ల రిషిత తండ్రి ఎన్.జగన్ రెడ్డి (యజమాని), 2-14, దత్తాత్రేయ గుడి, పార్థసారథి నగర్, పటాన్‌చెరు మండలం, ముత్తంగి, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ-502300, మొబైల్ 7095999717. 3) శ్రీ నల్లగండ్ల జగన్ రెడ్డి తండ్రి ఎన్.నరసింహ రెడ్డి (తనఖాదారు మరియు గ్యారంటార్), 2-14, దత్తాత్రేయ గుడి, పార్థసారథి నగర్, పటాన్‌చెరు మండలం, ముత్తంగి, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ-502300, మొబైల్ 9912401739.

**డియర్ సర్/మేడమ్,**

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసు.**

**మెసర్స్ గురుదత్త బ్యాగ్స్ (రుణగ్రహీత)**, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని యజమాని: నల్లగండ్ల రిషిత తండ్రి ఎన్.జగన్ రెడ్డి కాలానుగతంగా మా **రామచంద్రాపురం శాఖ** నుండి దిగువ రుణాలు/రుణ సదుపాయాలు వినియోగించుకున్నారు.

| నెం. | లోన్ నెం. | లోన్ స్వభావం/ పరిమితి | తేది నాటికి వడ్డీతో బకాయి | వడ్డీ రేట్ |
|---|---|---|---|---|
| 1. | 170012376196 | PMEGP | Rs.39,61,928.30 | 12.55% |
| 2. | 125006110212 | OD/OCC | Rs. 7,71,275.00 | 16.25% |
| | | మొత్తం | Rs. 47,33,203.30 | |

పై సదరు రుణం/రుణ సదుపాయాలు మా పేరున మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన సంబంధిత డాక్యుమెంట్ల రూపంలో దిగువ షెడ్యూల్‌లో మరింత నిర్దిష్టంగా వివరించబడిన ఆస్తులు తనఖా ద్వారా తగు విధంగా సెక్యూర్ చేయబడినవి. నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున **31-03-2025**న NPAగా బ్యాంక్ రుణాన్ని వర్గీకరించింది. అందువల్ల ఈ నోటీసు తేదీ నుండి అరవై రోజులలోగా తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలతో మొత్తం బకాయి **రూ. 47,33,203.30 (నలభై ఏడు లక్షల ముప్పై మూడు వేల రెండు వందల మూడు రూపాయల ముప్పై పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ సబ్జెక్ట్ చట్టంలోని సెక్షన్ 12(2) క్రింద ఇందుమూలంగా మీకు ఈ నోటీసు జారీచేయడమైనది. లేని యెడల సబ్జెక్ట్ చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము.

మా ముందస్తు అనుమతి లేకుండా ఏ విధంగాను షెడ్యూల్‌లో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులతో ఎటువంటి వ్యవహారాలు జరుపుట నుండి ఇందుమూలముగా మీరు నిరోధింపబడుతున్నారు. అమలులో గల సబ్జెక్ట్ చట్టం మరియు/లేదా ఏదేని ఇతర చట్టం క్రింద మాకు లభించే ఏవేని ఇతర హక్కులకు ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్ములను కోరడమైనది.

శాఖ రికార్డ్‌లో లభించే చివరిగా తెలిసిన మీ చిరునామాకు రిజిస్టర్డ్ పోస్ట్ ఎక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా డిమాండ్ నోటీసు కూడా మీకు జారీ చేయబడింది.

**స్థిరాస్తి వివరణ**

శ్రీ నల్లగండ్ల జగన్ రెడ్డి తండ్రి ఎన్.నరసింహ రెడ్డికి చెందిన, కులబ్‌గూర్ గ్రామం మరియు జిపి, సంగారెడ్డి మండలం మరియు జిల్లా రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా, తెలంగాణ వద్ద గల 8960 చ.గజాలు లేదా 7490.56 చ.మీటర్లు విస్తీర్ణం, సర్వే నెం.438 మరియు 445లో ఖాళీ భూమి ఆస్తి ప్లాట్ నెం.1 నుండి 43, **సరిహద్దులు:** ఉత్తరం: ఆర్.అమరేందర్ రెడ్డి వ్యవసాయ భూమి, దక్షిణం: ఇంగోలి వీరయ్య వ్యవసాయ భూమి, తూర్పు: గ్రామ రోడ్, పడమర: ఆర్.విజయశ్రీ వ్యవసాయ భూమి. **యజమాని: శ్రీ నల్లగండ్ల జగన్ రెడ్డి తండ్రి ఎన్.నరసింహ రెడ్డి.**

**తేది:**19-05-2025 సం/- అధీకృత అధికారి,
**ప్రదేశం:** సంగారెడ్డి కెనరా బ్యాంక్.



కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) | HO: బెంగళూర్, శాఖ కార్యాలయం: రామచంద్రాపురం (6658) శాఖ

Ref: 1/NPA/2025-26/6658261000010 తేది: 19.05.2025

**డిమాండ్ నోటీసు [సెక్షన్ 13(2)]**

రుణగ్రహీత/ గ్యారంటార్/ తనఖాదారుకు

**దిగువ తెలిపిన వారికి:** 1) **మెసర్స్ సుజి టెక్నోక్రాట్స్ & మ్యానుఫ్యాక్షరర్స్ (రుణగ్రహీత)**, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని యజమాని: శ్రీమతి అల సుజాత భర్త అల హరి బాబు, ప్లాట్ నెం.157, డా.ఎ.పి.జె.కలాం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్, నందిగామ గ్రామం, పటాన్‌చెరు, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ-502032. మొబైల్: 8096337208. 2) శ్రీమతి అల సుజాత భర్త అల హరి బాబు (యజమాని మరియు తనఖాదారు), ప్లాట్ నెం.134 మరియు 135, ఆనందనిలయం చైతన్య కిరణ్ హౌసింగ్ సొసైటి, నందిగామ గ్రామం, పటాన్‌చెరు, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ-502032. మొబైల్ 8328491855. 3) శ్రీ అల హరి బాబు తండ్రి అల సాయి బాబు (గ్యారంటార్), ప్లాట్ నెం.134 మరియు 135, ఆనందనిలయం చైతన్య కిరణ్ హౌసింగ్ సొసైటి, నందిగామ గ్రామం, పటాన్‌చెరు, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ-502032. మొబైల్ 8096337208.

**డియర్ సర్/మేడమ్,**

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసు.**

**మెసర్స్ సుజి టెక్నోక్రాప్ట్స్ & మ్యానుఫ్యాక్షరర్స్ (రుణగ్రహీత)**, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని యజమాని: శ్రీమతి అల సుజాత భర్త అల హరి బాబు కాలానుగతంగా మా **రామచంద్రాపురం శాఖ** నుండి దిగువ రుణాలు/రుణ సదుపాయాలు వినియోగించుకున్నారు.

| నెం. | లోన్ నెం. | లోన్ స్వభావం/ పరిమితి | తేది నాటికి వడ్డీతో బకాయి | వడ్డీ రేట్ |
|---|---|---|---|---|
| 1. | 6658261000010 | OD/OCC | Rs.1,02,30,028.31 | 16.10% |
| 2 | 170002041127 | GECL | Rs. 9,49,915.26 | 11.25% |
| 3 | 170008592403 | MSME | Rs.60,85,328.44 | 14.75% |
| 4 | 6658766000004 | MSME | Rs.42,14,885.93 | 13.10% |
| | | మొత్తం | Rs. 2,14,80,157.94 | |

పై సదరు రుణం/రుణ సదుపాయాలు మా పేరున మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన సంబంధిత డాక్యుమెంట్ల రూపంలో దిగువ షెడ్యూల్‌లో మరింత నిర్దిష్టంగా వివరించబడిన ఆస్తులు తనఖా ద్వారా తగు విధంగా సెక్యూర్ చేయబడినవి. నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున **31-03-2025**న NPAగా బ్యాంక్ రుణాన్ని వర్గీకరించింది. అందువల్ల ఈ నోటీసు తేదీ నుండి అరవై రోజులలోగా తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలతో మొత్తం బకాయి **రూ. 2,14,80,157.94 (రెండు కోట్ల పధ్నాలుగు లక్షల ఎనభై వేల నూట యాభై ఏడు రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ సబ్జెక్ట్ చట్టంలోని సెక్షన్ 12(2) క్రింద ఇందుమూలంగా మీకు ఈ నోటీసు జారీచేయడమైనది. లేని యెడల సబ్జెక్ట్ చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము.

మా ముందస్తు అనుమతి లేకుండా ఏ విధంగాను షెడ్యూల్‌లో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులతో ఎటువంటి వ్యవహారాలు జరుపుట నుండి ఇందుమూలముగా మీరు నిరోధింపబడుతున్నారు. అమలులో గల సబ్జెక్ట్ చట్టం మరియు/లేదా ఏదేని ఇతర చట్టం క్రింద మాకు లభించే ఏవేని ఇతర హక్కులకు ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్ములను కోరడమైనది.

శాఖ రికార్డ్‌లో లభించే చివరిగా తెలిసిన మీ చిరునామాకు రిజిస్టర్డ్ పోస్ట్ ఎక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా డిమాండ్ నోటీసు కూడా మీకు జారీ చేయబడింది.

**స్థిరాస్తి వివరణ**

సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి వద్ద నందిగామ గ్రామం మరియు జిపి, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ ఎంపిపి పటాన్‌చెరు, జడ్‌పిపి మెదక్ వద్ద గల, ఎలీప్ గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ (ఎ-గ్రిప్)గా పేరొందిన ఇండస్ట్రియల్ లేఅవుట్ ప్రాజెక్ట్‌లో సర్వే నెం.లు 413/E, 415/A, 415/AA, 412, 410, 409/AA, 416/A, 416/E2, 416/UU, 418/A,419/A, 418/AA, 418/E, 416/EE, 409/AA1, 411/AA, 409/AA1, 416/A, 413, 409/AA2, 411/E, 417/A, 417/AA, 411/A, 435/AA, 420/A1, 436/EE, 420/A, 347/A2, 398/AA, 398, 398/A, 416/AA, 416/E, 435/A, 391/A, AA, 392/A, AA, 395/A, AA, 396/A,AA, 397/A,AA, 404/A,AA,405/A,AA, 406/A,AA, 420/E, 408/EE, 420/E1/1, 420/EE, 436/E, 436/EE, 419/EE, 413/A, 436, 417, 443/AA, 443/A, 419/E & 419/E లో (ఎక.83.33 గుంటలలో) 1505 చ.మీటర్లుకు సమానమైన 1800 చ.గజాలు విస్తీర్ణం, నెం.157 కలిగిన ప్లాట్‌లో భూమి యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం: 2 మీటర్ల బఫర్ జోన్, దక్షిణం: ప్లాట్ నెం.156, తూర్పు: 12 మీటర్ల వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం.153. **యజమాని: మెసర్స్ సుజి టెక్నోక్రాట్స్ & మ్యానుఫ్యాక్షరర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు: శ్రీమతి అల సుజాత భర్త అల హరి బాబు.**

**తేది:** 19-05-2025 సం/- అధీకృత అధికారి,
**ప్రదేశం:** సంగారెడ్డి కెనరా బ్యాంక్.


# నేడు జిల్లాలో సీఎం పర్యటన

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి దామోదర రాజనర్సింహ

జహీరాబాద్, మే 22 : జహీరాబాద్ పర్యటనకు శుక్రవారం రానున్న సీఎం రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకుదామని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం ఝరాసంగం మండలంలోని కేంద్రీయ విద్యాలయం, హుగ్గెలి గ్రామ శివారులోని బసవేశ్వర విగ్రహాలను సీఎం ప్రారంభించనున్న ఏర్పాట్ల పనులను కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పీ పారితోజ్ పంకజ్, జహీరాబాద్ ఎంపీ సురేశ్ కుమార్ శెట్కార్, మాజీ మంత్రి చంద్రశేఖర్‌లతో కలిసి పరిశీలించారు. పట్టణ అల్గోల్ బై పాస్ రోడ్డు సమీపంలోని హెలిప్యాడ్, ప్రజా వేదిక బహిరంగ సభ ఏర్పాట్లు, సభ వైదికలో వీఐపీ గ్యాలరీ, మీడియా గ్యాలరీ, రూట్ల వారీగా వాహనాల పార్కింగ్, గ్రీనరీ స్టేజీ, స్టేజీ అలంకరణ పనులను పూర్తి చేసి సిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురీ, ఏఎస్పీ సంజీవ్ రావు ఉన్నారు.

**భారీ బందోబస్తు**

సీఎం పర్యటనకు భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్టు ఎస్పీ పారితోజ్ పంకజ్ తెలిపారు. సీఎం పర్యటనలో భాగంగా బందోబస్తు ఏర్పాట్లపై సమావేశాన్ని నిర్వహించి పోలీసులకు తగు సూచనలు, సలహాలను అందించారు. అదనపు ఎస్పీ సంజీవ్‌రావు, డీటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్‌రావు, డీఎస్పీ సైదా, సత్యయ్యగౌడ్, ప్రభాకర్, వెంకట్‌రెడ్డి, సీఐలు శివలింగం, హనుమంతు, ఎస్ఐ కాశీనాథ్ పాల్గొన్నారు.



మచ్నూర్ గ్రామ శివారులోని కేంద్రీయ విద్యాలయంలో ప్రారంభోత్స ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ, కలెక్టర్ , ఎస్పీ

# ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న సంఘసేవకులు ఆనంద్ కృష్ణారెడ్డి

జిన్నారం, మే 22 : బొల్లారం మున్సిపల్ పరిధిలోని వెంకటరెడ్డి నగర్‌కు చెందిన గోపి (36) మూర్ఛతో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సంఘ సేవకుడు ఆనంద్ కృష్ణారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అండగా నిలిచిన ఆనంద్ కృష్ణారెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు



ధాన్యం బస్తాలను లారీలో లోడింగ్ చేస్తున్న హమాలీలు

జిన్నారం, మే 22 : రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగంగా సాగుతున్నది. జిన్నారం మండలంలోని ఊట్ల, జిన్నారం, సోలక్పల్లి, వావిలాల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సాఫీగా సాగుతుంది. మరో పక్క కేంద్రం వద్ద రైతులు పెద్ద ఎత్తున ధాన్యం నిల్వ చేసి ఉంచారు. హమాలీలతో లోడింగ్ చేసిన ధాన్యాన్ని తక్షణమే కాలయాపన చేయకుండా మిల్లులకు తరలిస్తున్నారు. జిన్నారం కొనుగోలు కేంద్రంలో గురువారం 600 బస్తాల ధాన్యాన్ని లోడింగ్ చేసి మిల్లులకు తరలించారు. దాదాపు 350 బస్తాల ధాన్యాన్ని కాంటావేశారు. సోలక్పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో 660 బస్తాల ధాన్యాన్ని లోడింగ్ చేసి మిల్లులకు తరలించారు. వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిల్వ చేసిన ధాన్యం తడిసిన నేపథ్యంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు.

# భూములకు మార్కెట్ ధర చెల్లించాలి



నిమ్జ్ భూబాధితుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాంచందర్

జహీరాబాద్, మే 22 : నిమ్జ్ ప్రాజెక్టు కోసం రైతుల నుంచి బలవంతంగా సారవంతమైన భూములను తీసుకోవద్దని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బీ. రాంచందర్ అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని శ్రామిక భవన్‌లో న్యాల్‌కల్ మండలంలోని హద్నూర్, మామిడ్గి, న్యామతాబాద్, హుసెల్లి, గుంజోట్టి గ్రామాలకు చెందిన నిమ్జ్ భూబాధితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సారవంతమైన భూములను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న బాధిత రైతుల భూములను తిరిగి నోటిఫికేషన్ జారీ చేసి తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. ఎకరానికి రూ. 15 లక్షలు చెల్లించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మార్కెట్ ధరతో 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములను కోల్పోతున్న బాధిత రైతులకు మూడు రెట్లు పరిహారాన్ని అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూములను కాపాడుకునేందుకు న్యాయ పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తిరిగి నోటిఫికేషన్ జారీ చేసి భూమలను లాక్కునేందుకు ప్రయత్నిస్తున్న ప్రయత్నాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న బాధిత రైతులకు ఇండ్ల స్థలాలను కేటాయించడం లేదన్నారు. భూములపై అధారపడి కూలీలు పనిచేస్తున్న వారికి ఆదుకునేందుకు ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. జహీరాబాద్ పర్యటన కోసం వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి నిమ్జ్ భూబాధితుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు, భూబాధితులు పాల్గొన్నారు.

# రూప్లాతండాలో ముగిసిన వైద్య శిబిరం

సిర్గాపూర్, మే 22 : మండలంలోని రూప్లాతండాలో వారం నుంచి కొనసాగిన వైద్య శిబిరం ముగించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగమణి గురువారం తెలిపారు. వారం కిందట గ్రామంలో పలువురికి జ్వరాలు, కీళ్ల నొప్పులు రావడంతో చికున్ గున్యా లక్షణాలు ఉన్నాయని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేయడంతో, డీఎంహెచ్‌వో ఆదేశం మేరకు గత శుక్రవారం వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఇక్కడ జ్వరం, నొప్పులతో అస్వస్థతకు గురైన 11 మందికి చికున్‌గున్యా, డెంగీ, మలేరియా వ్యాధులపై రక్త పరీక్షలు నిర్వహించగా, అందరికీ నెగిటీవ్ ఫలితాలు వచ్చాయని వైద్యాధికారి తెలిపారు.

# నేడు ఆర్సీపురంలో విద్యుత్ అంతరాయం

రామచంద్రాపురం, మే 22 : ఆర్సీపురం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్‌కాలనీలో రోడ్డు విస్తరణలో భాగంగా 11 కేవీ లైన్ షిఫ్టింగ్ కోసం నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ తిరుపతమ్మ గురువారం తెలిపారు. అశోక్‌నగర్ సబ్‌స్టేషన్‌కు సంబంధించి 33/11కేవీ నుంచి వెలువడే 11కేవీ ఆర్సీపురం ఫీడర్‌లో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాని నిలిపివేస్తున్నట్లు, ఫీడర్ పరిధిలోని ఆర్సీపురం, శ్రీనివాస్‌నగర్, దర్గా, మండేమార్కెట్, సంగీత టాకీస్ ఏరియా, బొంబాయికాలనీలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

# బొల్లారం పోలీసులకు రాష్ట్ర స్థాయి ప్రశంసా పత్రాలు

పటాన్‌చెరు/జిన్నారం, మే 22 :కేసుల ఛేదనలో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన బొల్లారం సీఐ రవీందర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రఫీక్, సత్యనాయక్‌లకు రాష్ట్ర డీజీపీ జితేందర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో బొల్లారం పోలీసులకు అధికారులు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతి తక్కువ సమయంలో కేసును ఛేదించి, నిందితుడికి మరణ శిక్ష విధించడంలో వారు కృషి చేశారు. సంగారెడ్డి జిల్లాకు రాష్ట్ర స్థాయి లో గుర్తింపు తీసుకురావడంపై జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ అభినందించారు.



డీజీపీ జితేందర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న ఇన్‌స్పెక్టర్ రవీందర్‌రెడ్డి

# విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

జహీరాబాద్, మే 22 : ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులను ఆయన సందర్శించారు. అనంతరం మండలంలోని మల్చేల్మాలో శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాన్ని, మొగుడంపల్లి మండల కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న కస్తుర్బాగాంధీ బాలికల పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ఆయన వెంట సమగ్ర శిక్షణ మొబిలైజేషన్ వెంకటేశం, జీసీడీవో సుప్రియ, జహీరాబాద్, మొగుడంపల్లి మండల విద్యాధికారులు బస్వరాజ్, జాఫర్‌అల్లి, తదితరులు ఉన్నారు.



ఉపాధ్యాయులు శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న విద్యాధికారి వెంకటేశ్వర్లు

**సిర్గాపూర్‌లో..**

సిర్గాపూర్, మే 22 : ప్రాథమిక స్థాయి విద్యాబోధనలో పరిసరాల విజ్ఞానంపై ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఆర్‌పీ గోపాల్ అన్నారు. గురువారం సిర్గాపూర్ కేజీబీవీలో మూడో రోజు ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఆర్‌పీలు ప్రకాశ్ రావు, శివ, శోభ, టీచర్లు ఉన్నారు.

# బోధకాల వ్యాధి నిర్మూలనకు రక్తపరీక్షలు

రామచంద్రాపురం, మే 22 : బోధకాల వ్యాధి నిర్మూలనకు రాత్రి వేళల్లో రక్తపరీక్షలు చేస్తున్నామని పీహెచ్‌సీ డాక్టర్ కల్పన గురువారం తెలిపారు. శనివారం రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు రక్తపరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఆర్సీపురం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్‌కాలనీలో బోధకాల వ్యాధి నిర్మూలనకు వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కాలనీవాసులకు రక్త పరీక్షలు చేస్తారని, కాలనీవాసులు వైద్య సిబ్బందికి సహకరించాలని ఆమె సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించాలి

మనూరు, మే 22 : మండల పరిధిలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న ఇందరమ్మ ఇండ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ఎంపీడీవో హైమద్ హుస్సేన్ అన్నారు. గురువారం ఎంపీపీ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, టీఏలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని వాటిని పర్యవేక్షించాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో హైమద్ హుస్సేన్

# విద్యార్థుల్లో నైపుణ్యతను పెంచాలి

కోహీర్, మే 22 : ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లో బోధన నైపుణ్యం పెంచాలని ఎంఈవో జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. గురువారం కోహీర్ మండలంలోని దిగ్వాల్ జడ్పీ ఉన్నత పాఠశాల్లో ఆయా గ్రామాల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఆర్పీలు శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా శిక్షణను ఎంఈవో పరిశీలించారు. ఆర్పీల ద్వారా శిక్షణ పొందిన ఉపాధ్యాయులందరూ తమతీరును మెరుగుపర్చుకోవాలని సూచించారు. 25వ తేదీ వరకు నిర్వహించే శిక్షణను వినియోగించుకోవాలన్నారు.



దిగ్వాల్‌లో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంఈవో జాకీర్‌హుస్సేన్

# చౌటకూర్ తహసీల్దార్‌గా సంధ్య

చౌటకూర్, మే 22 : చౌటకూర్ మండల తహసీల్దార్‌గా ఎస్. సంధ్య నియమితులయ్యారు. వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో పర్యవేక్షకురాలిగా విధులు నిర్వహిస్తున్న సంధ్య అందోలు-జోగిపేట ఆర్డీవో కార్యాలయం పర్యవేక్షకురాలిగా నియమిస్తూ కలెక్టర్ వల్లూరు క్రాంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న అనుదీప్‌ను నాయబ్ తహసీల్దార్‌గా ఇక్కడే బాధ్యలు అప్పగించారు. గురువారం బాధ్యతలు స్వీకరించారు.



తహసీల్దార్ సంధ్య

# డంపింగ్‌యార్డును రద్దు చేయాలి



నల్లవల్లిలో డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

గుమ్మడిదల, మే 22: ప్యారానగర్ డంపింగ్ యార్డును రద్దు చేయాలని నల్లవల్లి, ప్యారానగర్, కొత్తపల్లి గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గురువారం డంపింగ్‌యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)కు వ్యతిరేకంగా నల్లవల్లిలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు 107వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా సర్కార్ స్పందించి డంపింగ్ యార్డుకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జేఏసీ నాయకులు, మహిళా సం ఘాలు పాల్గొన్నారు.

# పీజీ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

అందోల్, మే 22 : పీజీ కళాశాలలో వసతుల కల్పనకు కృషి చేస్తామని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం అన్నారు. గురువారం జోగిపేట పీజీ కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కళాశాల స్థలంలో నూతనంగా ప్రత్యేక కళాశాల భవనం, విద్యార్థులకు హాస్టల్ నిర్మించడానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి, ఓఎస్డీ జితేందర్‌రెడ్డి, పీజీ కళాశాల ప్రొఫెసర్ రాజేంద్ర నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోవర్ధన్, సిబ్బంది ఉన్నారు.



జోగిపేటలో మాట్లాడుతున్న ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

జహీరాబాద్, మే 22 : జహీరాబాద్ పట్టణ సమీపంలోని ఇంద్రప్రస్థ చౌరస్తాలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు ఎస్సై కాశీనాథ్ తెలిపారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రమైన గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడి వయస్సు 30-35 మధ్య ఉంటుందని, మృతదేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వ దవాఖానలోని మార్చురీలో భద్రపర్చినట్లు ఎస్సై పేర్కొన్నారు. హైవే పెట్రోలింగ్ హోంగార్డు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# డిపో అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

హుస్నాబాద్ టౌన్, మే 22: డిపో అభివృద్ధికి ఉద్యోగులందరూ సమన్వయంతో పనిచేయాలని కరీంనగర్ ఆర్టీసీ రీజియన్ ఈడీ సాల్మన్ అన్నారు. హుస్నాబాద్ ఆర్టీసీ బస్‌డిపోను గురువారం సాయంత్రం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రతిడిపోలో టీమ్ 20పేరుతో ఉద్యోగులందరితో కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు ప్రమాదాలు లేకుండా బస్సు సర్వీసులను నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రయాణికుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, బస్సు సర్వీసులకు ఆటంకాలు రాకుండా ప్రత్యేకంగా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమావేశంలో కరీంనగర్ ఆర్టీసీ ఆర్ఎం రాజు, డిప్యూటీ రీజినల్‌మేనేజర్ భూపతిరెడ్డి, హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీసీ ఈడీ సాల్మన్



గుమ్మడిదల: బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయం నుంచి ప్రారంభమైన హనుమాన్‌శోభాయాత్రలో పాల్గొన్న డీఎస్పీ ప్రభాకర్, భక్తులు

# రోడ్డుపై స్పృహ తప్పి పడిపోయిన బాలిక

కోహెడ, మే22: కోహెడ మండలం హనుమకొండ సిద్దిపేట రహదారి కోహెడ క్రాసింగ్ సమీపంలో గురువారం బాలిక స్పృహ తప్పి పడిపోయింది. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌కి ఫోన్ చేసి హుస్నాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కన్నపేటకు చెందిన వారు హుస్నాబాద్ దవాఖానకు చేరుకొని తమ బాలికేనని గుర్తుపట్టారు. బాలిక అక్కగ్రామమైన సముద్రాలలో గృహప్రవేశానికి హాజరై వ్యవసాయ బావి వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా స్పృహతప్పి పడిపోయినట్లు తెలిపారు. బాలిక తల్లిదండ్రుల వద్దకు చేరడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.



పటాన్‌చెరులోని జేపీ కాలనీ హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



పటాన్‌చెరులో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

# ఘనంగా హనుమాన్ జయంతి

హనుమాన్ జయంతి వేడుకలు సంగారెడ్డి జిల్లావ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. పటాన్‌చెరులోని జేపీ కాలనీలో ఉన్న పంచముఖ వీరహనుమాన్ ఆలయంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నాగరాజు యాదవ్ పూజలు చేశారు.

*-సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, మే 22*